
నరవలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న గంద్రెడ్డి మహాలక్ష్మినాయుడు, దాడి నూకరాజు, చొప్పా నాగరాజు


సుజాతనగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మెంటి మహేష్


నాయుడుతోట అప్పలనర్సయ్యకాలనీలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న యతిరాజుల నాగేశ్వరరావు


అక్కిరెడ్డిపాలెంలో నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఉగ్గిన గోవింద్, నక్కా మహేష్ నాయకులు


వేపగుంట కూడలి వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తామర్ల నర్సింగ్, బల్ల రాంబాబు, చందుయాదవ్, సూరిబాబు, నాయకులు


జుత్తాడ జగనన్న కాలనీలో నివాళులర్పిస్తున్న బొడ్డు సూర్యప్రకాష్, నాయకులు, మహిళలు


పెందుర్తి సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బిస్కెట్‌లు అందిస్తున్న వైఎస్సార్ అభిమానులు

దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు నియోజకవర్గంలో ఊరూవాడా ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు అభిమానులు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. ఆస్పత్రులు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తమకు తోచిన రీతిలో వైఎస్సార్‌పై తమ గుండెల్లో దాగిన అభిమానాన్ని చాటుకున్నారు.



ఊరూ వాడా ఘనంగా మహానేత జయంతి వేడుకలు

సేవా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పెందుర్తి కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న అదీప్‌రాజ్, శరగడం చినఅప్పలనాయుడు, జయరామ్, ఎంపీపీ నాగమణి, తదితరులు

చెదరని జ్ఞాపకం.. చెరగని సంతకం

పెందుర్తి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు పెందుర్తి నియోజకవర్గంలో మంగళవారం వేడుకగా జరిగాయి. పెందుర్తి కూడలి వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. రాష్ట్రాన్ని దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత వైఎస్సార్‌దే అన్నారు. వైఎస్సార్ మరణానంతరం రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో మహానేత అడుగుజాడల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. కానీ దురదృష్టవశాత్తు కూటమి అధికారంలోకి రావడంతో మరోసారి రాష్ట్రంలో గడ్డు పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మహానేత స్ఫూర్తితో పోరాటాలు చేసి ప్రజల ఆశీర్వాదంతో మరోసారి వైఎస్ జగన్ సీఎం కావడం ఖాయమన్నారు. పెందుర్తికి చెందిన పలువురు వైఎస్సార్ అభిమానులు స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బిస్కెట్‌లు, లయోలా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు బయిలపూడి భగవాన్ జయరాం, ఉప్పిలి కనకరాజు, మధుపాడ అంజి, ఎంపీపీ మధుపాడ నాగమణి, పార్టీ నేతలు గొరపల్లి శ్రీను, కొయిలాడ శ్రీను, రాపర్తి మాధవరావు, గొంప అప్పారావు, వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 88వ వార్డు నరవలోని వైఎస్సార్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు గంద్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, సీనియర్ నేత దాడి నూకరాజు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు సర్వసిద్ధి బొర్రయ్య, సర్వసిద్ధి తాతారావు, బొట్ట ముత్యాలు, చట్టి తాతారావు, నారపిన్ని అప్పలరాజు, మాటూరు అప్పారావు, శేఖర్‌మంత్రి శ్రీనివాస్, పల్ల చిన్న, వీటీఆర్, చొప్ప అనిల్, వంగలపూడి గణేష్, పట్నాల లక్ష్మణ్, సర్వసిద్ధి శ్రీను, పీటీ శ్రీను, చొప్పా కనకరాజు, కిలన అప్పలరాజు, చొప్పా రాజు, సీహెచ్ కనకరాజు, లాలం శ్రీను, పత్తి లక్ష్మణ్, అమరపిన్ని బాబారావు, సన్యాసిరావు, మచ్చ మహేష్, గొన్న నరసింహమూర్తి, పల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 94వ వార్డు వేపగుంట కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు తామర్ల నర్సింగ్, సీనియర్ నేతలు బల్ల రాంబాబు, సూరి


సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అన్నంరెడ్డి అదీప్‌రాజ్, స్థానిక నాయకులు


అడవివరంలో కేక్ కట్‌చేస్తున్న కొలుసు ఈశ్వరరావు

శెట్టి సూరిబాబు, చందుయాదవ్ పూలమాల వేసి అంజలి ఘటించారు. నాయకులు బండి సత్తిబాబు, శెట్టి సోమశేఖర్, ఎస్‌జేడీ శ్రీను, యతిరాజుల నాగేశ్వరరావు, సంపత్ వర్మ, తిల్లు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

- నాయుడుతోట అప్పలనర్సయ్యకాలనీ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు నివాళి అర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. దాదాపు 200 మంది పేదలకు, పిల్లలకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు.
- జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వార్డు పార్టీ అధ్యక్షుడు మెంటి మహేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేశారు. డి.ఎస్ మూర్తి, మహేష్‌బాబు, రాంబాబు, స్వామినాయుడు, వర్మ, సన్నీ, చంటి, ఈశ్వరరావు, గోపి, జగన్, బాబ్జీ, విజయలక్ష్మి, రజని, గణేష్, ప్రసాద్, పట్నాయక్, రాజు పాల్గొన్నారు.
- గుర్రంపాలెం పంచాయతీ అక్కిరెడ్డిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ ఉగ్గిన దేముడు, సీనియర్ నాయకుడు నక్కా మహేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. నక్కా అప్పారావు, వెంకటరమణ, నక్కా బాలు, వినయ్, రాము, రమణ, సత్తిబాబు, ప్రసాద్, నూకరాజు పాల్గొన్నారు.
- వాలిమెరక జుత్తాడలోని జగనన్న కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ బొడ్డు చంద్రవాణి, పార్టీ సీనియర్ నేత బొడ్డు సూర్యప్రకాష్ పూలమాల వేసి అంజలి ఘటించారు. కేక్ కట్ చేశారు. పార్టీ నాయ


అసకపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాపుశెట్టి శేషుబాబు తదితరులు

కులు ఎస్.రమణ, ముప్పల శ్రీను, యమరణి శ్రీను, అప్పికొండ శ్రీను, భీమవరపు కుమార్, జి.రమణ, ఆదినారాయణ, కాటిపల్లి అప్పారావు, సారిపల్లి గణేష్, బమ్మిడి రాజు, కె.మర్రిబాబు, జి.సురేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాచలం: వైఎస్సార్ జయంతి వేడుకలను అడవివరంలోని ఓ కల్యాణమండపంలో 98వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. కార్యక్రమంలో అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు పీతల అప్పలరాజు, లంక సత్తిబాబు, బొట్టా శ్రీను, ఆదిరెడ్డి, బోర కృష్ణారెడ్డి, లండ వెంకటరమణ, సిరిపురపు కృష్ణ, ఆకుల నాగరాజు, ఎన్.అప్పారావు, శిడగం తాతబాబు, సింహాచలం దేవస్థానం మాజీ ట్రస్టీ సిరిపురపు ఆశాకుమారి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం: మండలంలో వాడవాడలా దివంగత మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా


వెదుళ్లనరవలో వైఎస్సార్ విగ్రహం వద్ద వార్డు ఇన్‌చార్జ్ గంద్రెడ్డి మహలక్ష్మినాయుడు తదితరులు


గౌతులచ్చన్న కూడలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


పరవాడలో వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, పార్టీ శ్రేణులు


పెందుర్తి లయోలా వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం అందిస్తున్న వైఎస్సార్ అభిమానులు

జరిగాయి. సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు గండి రవికుమార్, బోకం రామునాయుడు, అధికార ప్రతినిధి కొటాన రాము, మండల కన్వీనర్ కర్రి బాబు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్‌రాజ్, పార్టీ నాయకులు వనం అచ్చెంనాయుడు, వడ్డాది అప్పలరాజు, బోను గంగునాయుడు, దనిమిరెడ్డి శ్రీనివాసరావు, యర్రా శ్రీనివాసరావు, బైలపూడి రామారావు, బొడ్డేటి మహలక్ష్మినాయుడు, మళ్ల కోటేశ్వరరావు, కర్రి శ్రీను, సబ్బవరపు నాగభూషణం, సబ్బవరపు సత్యనారాయణ, ఐడి బాబు, యడ్ల నాయుడు, పెచ్చేటి రమేష్ నాయుడు, సేనాపతి దుర్గ, చిన్నారావు, గవర రాజు, కొటాన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

- అసకపల్లిలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ నేతలు కరణం రమణ, హరికృష్ణ, కర్రి అప్పారావు, మొల్లి సుజాత, కర్రి కనకరాజు, ఉల్లి ప్రసాదరావు, అడపా గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: దివంగత మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు మండలంలో వాడవాడలా వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పరవాడ సంతబయలులో ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికి ఇళ్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను నిర్మించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. సీనియర్ నాయకులు గండి రవికుమార్, చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- గౌతులచ్చన్ననగర్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, పార్టీ నాయకులు గొర్లి గోపి, పైల హరీష్, గొర్లి ఎరుకునాయుడు పూల మాలలు వేసి ఘననివాళులర్పించారు. బొద్దపు అప్పారావు, మేడిశెట్టి రాజారావు, చిట్టూరి రాజా, చినఅప్పలరాజు, పైల అప్పారావు, కోమటి శేష సురేష్, బొండా శ్రీనివాసరావు పాల్గొన్నారు.


క్లుప్తంగా

అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం


నిత్యకల్యాణంలో జీలకర్రబెల్లం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేసి ఉదయం 9.30 నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణాన్ని ఘనంగా జరిపారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

అదీప్‌రాజ్ పరామర్శ


బుజ్జిని పరామర్శిస్తున్న అదీప్‌రాజ్

సబ్బవరం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పైడివాడ అగ్రహారానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తాళ్ల బుజ్జిని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు గండి రవికుమార్, కొటాన రాము, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్‌రాజ్, సర్పంచ్ వడ్డాది అప్పలరాజు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాపుశెట్టి శేషుబాబు, కొటాన వెంకట రమణ, ఎస్‌పీ రాజు, యడ్ల నాయుడు, సేనాపతి దుర్గ తదితరులు ఉన్నారు.

కూటమి వైఫల్యాలను ప్రజల్లో ఎండగడదాం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్


క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న అదీప్‌రాజ్, ప్రార్టీ శ్రేణులు

- ‘రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో’ పేరిట ప్రజల్లోకి
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్

పరవాడ: సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోన రామారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పేరిట ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశారో వివరించాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనందువల్ల జరిగిన నష్టాన్ని ప్రజలు వివరిస్తూ వారిని చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జూన్ 25 నుంచి అమలవుతున్న ఈ కార్యక్రమం 5 వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని తెలిపేలా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కుటుంబం సగటున రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు నష్టపోయారని, ఏయే పథకాలు నిలిపేయడం వల్ల నష్టపోయారో.. ప్రజలకు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు నడుంబిగించాలని సూచించారు.

పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజులు హాజరైన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్, వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు, సీనియర్ నాయకులు చుక్క రామునాయుడు, బొద్దపు చిన్నారావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శీరం నదియా, సర్పంచ్‌లు గొర్లి గోపిఅమ్మలు, పెదిశెట్టి పూజాశేఖర్, వెన్నల అప్పారావు, కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకునాయుడు, యువజన విభాగం అధ్యక్షుడు బండారు శ్రావణ్, మాజీ ఎంపీటీసీలు సుందరపు అప్పారావు, కావలి రాజు, నాయకులు కె.తాతాజీ, దలాయి రాము, పైల సత్తిబాబు, జూనియర్ అప్పలనాయుడు, ఎస్.శ్రీను, కూండ్రపు కృష్ణంనాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదుల పాక సన్యాసిరావు, కంచిపాటి భాస్కర్, మాసవరపు అప్పారావు, యమహా నాయుడు, కె.ఉమామహేశ్వరి, పాశిల దివ్య, శేషసురేష్, గంజి లక్ష్మి, పైల రేగారావు, కన్నూరు నేస్తాలు, పల్లా గోవిందు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిప్రదక్షిణ ఏర్పాట్లలో అలక్ష్యం తగదు

సింహాచలం: లక్షలాదిమంది భక్తులు పాల్గొనే గిరి ప్రదక్షిణ ఏర్పాట్లలో సింహాచలం దేవస్థానం అధికారుల నిర్లక్ష్యంపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 9న జరిగే గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లపై దేవస్థానం కార్యాలయంలో ఈవో వి.త్రినాథరావు, ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతిచెందిన ఘటన మరువక ముందే గిరి ప్రదక్షిణకు తొలి పావంచా వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్ కూలడం ఆక్షేపణీయమన్నారు. గోడ కడితే పడిపోద్ది.. షెడ్ వేస్తే కూలిపోద్ది..అ న్నట్టు అధికారుల తీరు ఉందన్నారు. దేవస్థానం ఇమేజ్ మసకబారుతోందని, ప్రజలు నవ్వుకుంటున్నారని మండిపడ్డారు. ఇన్‌చార్జి ఈవో అని.. నిర్లక్ష్యంగా ఉంటున్నారా అంటూ త్రినాథరావుని నిలదీశారు. భక్తులపట్ల దురుసుగా ఉండొద్దని దేవస్థానం అధికారులకు, పోలీసులకు సూచించారు. భక్తులకు ఆహారపదార్థాలు, పానీయాలు అందించే స్వచ్ఛంద సంస్థలను నిరాశ పరిచేలా వ్యవహరించొద్దని సూచించారు. గత ఏడాది ఏడు లక్షల మంది గిరి ప్రదక్షిణ చేశారని, ఈసారి పది లక్షలమంది చేస్తారని అంచనా వేసినట్టు మీడియాకు గంటా తెలిపారు.


అధికారులతో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

పరవాడ: ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎన్టీపీసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సిటు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ మెయిన్ గేట్ వద్ద ఎన్టీపీసీ కార్మికులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పి.పి.నాయుడు, గోవిందరాజులు, రామారావు పాల్గొన్నారు.


కార్మికులతో మాట్లాడుతున్న గనిశెట్టి

మొక్కలు నాటిన ఎమ్మెల్యే


ఆరిపాకలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పంచకర్ల

సబ్బవరం: ఉద్యాన రైతులను ఉపాధి హామీ పథకం ద్వారా ఆదుకునేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని ఆరిపాకలో ఉపాధి పథకంలో అందించిన మొక్కల్ని నాటారు. మండలంలో సుమారు 75 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఒక్కో ఎకరాలో మొక్కల పెంపకానికి రూ.40 వేలు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దాడి ఝాన్సీలక్ష్మీరాణి, ఎంపీడీవో పద్మజ, స్థానిక నేతలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్క నాటుతున్న ఏపీడీ అంజనేయులు

పెందుర్తి: పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఉపాధి హామీ పథకం ఏపీడీ కె.అంజనేయులు అన్నారు. ఉపాధి పథకం ద్వారా మంజూరైన మొక్కలను ఎస్ఆర్ పురం పంచాయతీలో మంగళవారం నాటారు. ఏపీడీ మాట్లాడుతూ గ్రామీణ రైతులకు ఉపాధి పథకం ద్వారా ఫలసాయం మొక్కలను అందిస్తున్నామన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.శ్యామల, ఎంపీపీ మధుపాడ నాగమణి, సర్పంచ్ దూది విజయలక్ష్మి, నాయకులు మధుపాడ అంజి, దూది వెంకటరమణ, మండల ఉద్యాన శాఖ అధికారి సోనీ, ఎంపీడీవో అప్పలరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

పరవాడ: సమాజ అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సింహాద్రి ఎన్టీపీసీ కృషి చేస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు హెడ్ సమీర్‌శర్మ తెలిపారు. సంస్థ 28వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పరిపాలనా భవనం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించారు వేడుకల్లో పాల్గొన్న సమీర్‌శర్మ మాట్లాడుతూ 1997 నుంచి ఇప్పటి వరకు సింహాద్రి ఎన్టీపీసీ సాగించిన ప్రయాణాన్ని వివరించారు. ఇది మొట్ట మొదటి తీర ప్రాంత విద్యుత్ ప్రాజెక్టుగా పేర్కొన్నారు. సీఎస్సార్ కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ, సమాజాభివృద్ధి, సమ్మిళిత కార్యకలాపాలలో చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు. వివిధ సందర్భాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధికారులు, యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించిన ఎన్టీపీసీ సింహాద్రి ఈడీ సమీర్‌శర్మ